వ్యంగ్యహాస్యరచన



# గాడిదల తిరుగుబాటు

మునిమాణిక్యం నరసింహారావు

గాడిదలారా! ఒక్కమాట చెపుతాను.

'ఏమంటే. ఇక మీకూ, మాకూ పొత్తు కుదరదు. మీ వలెనే. మాకునూ తోకలున్నవి. తినుట యందునూ. త్రాగుట యందునూ భేదము లేదు. భాష కూడా ఒక్కటే అయినా మీరు, మేమూ ఒకటి కాదు. మా రంగు వేరు, మీ రంగు వేరు. మా సంస్కృతి వేరు మీ సంస్కృతి వేరు. మా అభిరుచులు వేరు, మీ అభిరుచులు వేరు. అంతేకాదు. మీరు నివసించే స్థలాలు వేరు. మా మేత తిండి ఒకటే అయినా మేము ఆహారమును నెమరువేస్తాము. మీకు అది చస్తే చేతకాదు. గాడిదలను ఎందుగడ్డితో పేనిన త్రాళ్ళతో కట్టివేస్తారు. మమ్ములను కట్టివేయటానికి అందమైన పలుపులుంటవి. మా యజమానులు రంగు రంగుల పూసల పేరతోనూ, తెల్లని వెండివంటి లోహముతోనూ చేయబడిన గొలుసులతోనూ, చిరు గంటల దండలతోనూ, మా మెడలను అలంకరిస్తారు. గాడిదలు అట్టి అలంకారాలకు నోచుకోలేవు. తర్వాత ఏరువాక ఉత్సవములో మమ్ములను సుందరములైన వివిధ ఆభరణములతో అలంకరించి పూజిస్తారు. గాడిదను పూజించే గాడిద లేదు.

మేము ఇన్నాళ్ళు మీతో కలిసి ఉన్నాము. ఇక ఉండము. మేము వేరే ఏర్పాట్లు చేసుకుంటాము. మీ దారి మీది. మా దారి మాది. మేము మీరు తగిలించిన శృంఖలముల నుండి విముక్తులము కావాలంటే మీపై తిరుగుబాటు చేయవలసి వుంటుంది.

మీరు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసినటే మేము మీపై తిరుగుబాటు చేస్తాము. మీరు ఇప్పుడువున్న స్థితిలో రేపు మేము ఉండాలి అట్లా కావటానికి, ఆ స్థితి రావటానికి మీరు దేశము వదలి వెళ్ళిపోక తప్పదు. అల్లాగ వెళ్ళిపోక పోతే మా పాద తాడనములు తప్పవు

నీలో "మహిషములకూ జై!" అని మరొకసారి అల్పంగా మూత్ర విసర్జన చేసి, ఉన్నతాసనముల నుండి క్రిందికి లంఘించింది. కరతాళధ్వనులతో దిక్కులు మారుమ్రోగినవి

సభ అయిపోయింది. వాటి ఇళ్ళకు అవి వెళ్ళిపోయాయి.

మహిషములు వెన్నెల రాత్రులందు రహస్య సమావేశములు జరిపి తిరుగుబాటు జరపవలసిన విధానాన్ని గూర్చి తర్జనభర్జనలు చేయసాగినవి. కార్యక్రమము నిర్ణయించుకొన్నవి అయితే అది రహస్యము.

మరునాడు కొన్ని దున్నలు బలిష్ఠములైనవి, ప్రయాణీకులపైబడి వారిని కొమ్ములతో పొడిచి, కాళ్ళతో తన్ని నానా హింసలూ పెటినవి డూబ్రూపై కోపము ఏమిటి! అమాయకులైన ప్రజలను హింసించడం ఏమిటి? ఈ రెండింటికి ఏమి సంబంధము? ఆ విషయమై ఆలోచించే శక్తి దున్నపోతులకు ఎక్కడిది?

ఇట్టి సంఘటనలు తరచుగా జరుగుతున్నట్లు డూబ్రూకు వార్తలు రాసాగినవి.

ఒక్కొక్కసారి అయిదారు దున్నలు కలిసి ఏకంగా బస్సుపైబడి ప్రయాణీకులను హతమార్చడమే కాక బస్సునుకూడా ధ్వంసము చేసినవి.

చివరకు అవి డూబ్రూ నివసించు గుడారముపైబడి దానిని పడదన్ని నాశనము చేసినవి.

రోజు రోజూ వాటి దుండగములు మితిమీరిపోయినవి. అవి ఎట్లా చేయగలుగుతున్నవోగాని, కొన్ని ఇండ్లకు నిప్పు పెట్టినవి. మనుష్యులను పాద తాడనముల చేత చంపినవి. కోతకు వచ్చిన పొలములను త్రొక్కి ధ్వంసము చేసినవి

ఒక సంఘటన జరిగినట్లు తెలియగానే పోలీసులు మడకర్రలతో అక్కడకు వెళ్ళేవారు. కాని, వారు వచ్చేటప్పటికే అక్కడ పని అంతా అయిపోయేది. దున్నలు, ఏనుబోతులు తమ ఇక్కువలకు పారిపోయేవి.

ఎవరి దున్నలను వారు అదుపులో ఉంచుకోవలెనని, అట్లా చేయనివారిని కఠినంగా శిక్షిస్తామని డూబ్రూ ఆజ్ఞాపించింది. కాని, యజమానులకు తెలియకుండానే ఈ పొగరుమోతులు విధ్వంసక కార్యక్రమంలో పాల్గొనేవి.

ఒక మనుష్యుని చంపుట ఒక పొలమును నాశనము చేయుట వాటికి ఒక ఆట.

"మీకు కావలసిన సౌకర్యాలు ఇస్తాము మీరు దుండగములను మానివేయ్యండి" అని డూబ్రూ నీలోకు రాయబారం పంపింది.

"మీరు ఇవ్వబోయే సౌకర్యాలు మాకు తెలుసు. వాటితో మేము తృప్తిపొందము. ప్రస్తుతం మమ్ములను అలా ఊరుకోబెట్టి ఆ తరువాత మీరు లోక రూడించి మమ్ములను అణచివేస్తారు. మీ ఎత్తులు మాకు క్రొత్తకాదు. మిమ్ములను నమ్మలేము. మీరు ఈ దేశమునుండి వెళ్ళిపొండి" అని నీలో చెప్పి పంపినాడు. ఇటువంటి రాయబారములు మరికొన్ని నడిచినవి. కానీ అన్నీ నిష్ప్రయోజనములు అయినాయి.

ఇంతలోనే ఇంకొక గండకత్తెర వచ్చిపడ్డది.

అది కార్తీక మాసం. దశమి. ఆ రోజున రహస్య వార్తా సేకరణ చేసేవారు వచ్చి చెప్పారు పౌర్ణమి రోజున



సలామ్
దాని గణనీయమైన
నాణ్యతలో
తరుగులేదు
ఎన్నేళ్లు గడిచినా
1855 Mohmeak's నుంచి
Mohmeak's
సోలన్ నెం. 1
మాల్టు
విస్కీ
విశిష్టమైన మిళాయింపు ప్రత్యేకమైన మాధుర్యం దావిక దేసాటి. లోపంలేనిమున్నతనం. అతి సున్నితమైన శీతలనం. మార్దవంగా రుచి. ఈరాత్రే అడగండి సోలన్ నెం. 1 కావాలని మిగిలినఅన్ని విస్కీలనుంచి వేరైన మేలి విస్కీ.
GUARANTEED PURE MALT WHISKEY
WHISKEY
KASAULI DISTILLERY
ALL MALT
GUARANTEED PURE
MALT WHISKEY
M M B LTD.
Mohmeak's
SINCE 1855
SOLAN No.1
MALT WHISKEY
MALT WHI
భవనం Mohmeak's 1855 నుంచీ
మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్. స్థాపితం 1855

# గాడిదల తిరుగుబాటు

రాత్రి 12 గంటలకు మహిషములు రాజధానీ నగరంపైపడి పట్టణమును తగులపెట్టి నిర్ధూమధామము చేస్తాయట అని.

ఈ వార్త విని డూ్రబూ. భట్టారకుడు కళవళ పడిపోయినారు నీలో సంగతి డూ్రబూకు తెలుసు. అతడు గండర గండడు. అన్నంత పనీ చేయగల సాహసికుడు మానవుడు అతనికి తృణప్రాయుడు. హింస వానికి ఒక క్రీడ. ఒక తమాషా మనిషిని. కాళ్ళతో తన్ని గిట్టలతో మరించి చంపడం ఆతనికి శౌర్య ప్రదర్శనము. అతనిని చేతనైతే ఎదుర్కోవాలి. లేకపోతే సహించి ఊరుకోవాలి. అతని దుండగములకు అంతులేదు

డూ్రబూ భటారకునితో "ఏమయ్యా మహాశయా ఇప్పుడు మనము ఏమి చెయ్యాలి? ఏదో ఒకటి చేయకపోతేమన పని ఆఖరే. ఏదో ఒక ఉపాయం ఆలోచించి చెప్పండి." అని విన్నవించుకొన్నది.

భట్టారకుడు జ్యోతిష శాస్త్ర నిష్ణాతుడు జ్యోతిష గ్రంథాలను తిరగేసి "సహోదరా ఇది మనకు అనుకూల సమయము మనలను ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు. ఆతని ఆటలు సాగవు ఆ దుష్టుని ఆటలు సాగకుండా ఉండేందుకు ఉపాయం లేకపోలేదు. అని చెప్పి తాను ఆలోచించి పెట్టి ఉంచిన పథకాన్ని గురించి వివరాలు ఏమీ చెప్పక నీకేమీ భయము లేదు. నేను చూస్తా ఆ విషయం అంతా" అని అభయహస్తం ఇచ్చింది.

పౌర్ణమినాడు దున్నలూ, ఎనుబోతులూ అన్నీ సమావేశమై పట్టణంపై దండెత్తడానికి బయలుదేరినవి. భట్టారకుడు వాటిని పారదోలడానికి సైన్యాన్ని పంపలేదు. వాటిని ఎదుర్కొనడానికి సాయుధపాణులైన సైనికులు రాలేదు.




అందరూ హడలిపోయినారు. డూ్రబూ నాశనానికే వచ్చింది. దున్నలతో ఈ ఆర్వేరము అన్నారు. అందరూ తమ తమ ఇండ్లలో దూరి ఊపిరి బిగపట్టుకుని కూర్చున్నారు.

ఇంతలో అంబా అన్న అరుపులతో దిక్కులు పిక్కటిల్లినవి సింహాలు గర్జించినట్లు, కారుమేఘాలు ఉరిమినట్లు భయంకరమైన శబ్దాలతో దిక్కులు మారుమ్రోగినవి. ప్రజలు గజగజలాడిపోయినారు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని కూర్చున్నారు.

ఎనుబోతులు గుంపులు గుంపులుగా బయలుదేరి పట్టణముపై పుకి బయలుదేరినవి. వాటి సంతోషానికి అంతులేదు. కొన్ని ఎగురుతున్నవి. కొన్ని గంతులు వేస్తున్నవి అరుస్తున్నవి, గర్జిస్తున్నవి. అంతా బీభత్సముగా ఉంది.

మహిషములు ఎగరడమూ, అరవడమూ పౌరుషమును వ్యక్తము చేయుట కొరకే. శత్రువులపైగల ద్వేషభావమునకు అది బాహిర రూపము

ఈ అరపులు విని డూ్రబూ హడలిపోయింది. భట్టారకుడు ఈ ఉపద్రవాన్ని ఎదుర్కొనడానికి ఏమి ఏర్పాట్లు చేశాడో డూ్రబూకు తెలియదు. డూ్రబూ భయపడటానికి అదీ కారణము.

ఇటువంటి విప్లవ సైనికదళాలు ఇంకా ఎన్ని వున్నవో అని తల్లడిల్లిపోయింది డూ్రబూ. ఈ విప్లవాన్ని అణచడానికి ఆయుధపాణులైన వేయిమంది సైనికులను భట్టారకుడు పంపిస్తాడని డూ్రబూ అనుకొన్నది, కానీ ఆ పని జరుగలేదు. డూ్రబూకు భట్టారకునియందు అచంచలమైన విశ్వాసం వుంది. అతని సామర్థ్యమును డూ్రబూ ఎప్పుడూ శంకించలేదు. కాని పట్టణ రక్షణకై ఆయన చేసిన ఏర్పాట్లు ఏమిటో తెలియక డూ్రబూ వికలమైన మనస్సుతో తహతహలాడిపోయింది. ఇంతలో పసులకు ఇష్టమైన జనపకట్టల వాసన నలుదిక్కులకు వ్యాపించింది, వెంటనే అంబా అన్న కేకలు మళ్ళీ వినపడ్డవి, విప్లవకారులయిన మహిషములు ఒక దిక్కునకు గంతులేస్తూ పరుగెత్తసాగినవి.

(సశేషం)